# పురుష సూక్తము

నారాయణ

శ్రీ సీతారామ సేవా సదన్
తమ్మచెరువు కట్ట, మంథని – **505184**
జిల్లా: పెద్దపల్లి, తెలంగాణ.
Ph: 8096024731

# పురుష సూక్తము

## తెలుగు చేత: నారాయణ

శ్రీ సీతారామ సేవా సదన్
తమ్మచెరువు కట్ట, మంథని – **505184**
జిల్లా: పెద్దపల్లి, తెలంగాణ. **Ph: 8096024731**

# పురుష సూక్తము

## తెలుగు చేత: నారాయణ

మొదటి ముద్రణ: సర్వజిత్ నామ సంవత్సర విజయదశమి **(21-10-2007)**

అమూల్యము

డి.టి.పి: కొల్లారపు సాయికృష్ణ



ప్రచురణ:

శ్రీ సీతారామ సేవా సదన్

తమ్మచెరువు కట్ట, మంథని – **505184.**

జిలా: పెద్దపల్లి, తెలంగాణ. **Ph: 8096024731**

ముద్రణ:

సత్యనారాయణ ప్రింటర్స్, **H.NO: 4-6-143/144,**

తిలక్ రోడ్, కరీంనగర్ – **505001.** తెలంగాణ.

ఓం

# పురుష సూక్తము

ఋగ్వేదము 10-90, దేవత – పురుషుడు.

ఋషి: నారాయణ ఛందస్సు అనుష్టుప్ త్రిష్టుప్

## శ్రీ పురుష సూక్తం

ఓం తచ్చం యోరావృణీమహేI
గాతుం యజ్ఞాయI
గాతుం యజ్ఞపతయేI
దైవీ స్వస్తిరస్తు నఃI
స్వస్తిర్మానుషేభ్యఃI
ఊర్ధ్వం జిగాతు భేషజమ్I
శం నో అస్తు ద్విపదేI
శం చతుష్పదేI
ఓం శాంతిః శాంతిః శాంతిఃII

ఓం మాయజ్ఞమనుకూలమగుటకు ప్రార్థింతుమిపుడు
యజ్ఞము కొరకు గానము చేసెదముగాక
యజ్ఞపతి కొరకు గానము చేసెదముగాక
దైవము మాకు స్వస్తి కల్గించుగాక
మనుష్యులకు స్వస్తి కలుగుగాక
మేమిక ముందు ఆరోగ్యముగ ఉండెదముగాక
ద్విపదులు సుఖముండెదరుగాక
చతుష్పదములు సుఖముండుగాక
ఓం శాంతిః శాంతిః శాంతిః

1. ఓం సహస్రశీర్షా  పురుషః। సహస్రాక్షః సహస్రపాత్।
స భూమిం విశ్వతో వృత్వా। అత్యతిష్ఠదశాంగులమ్॥

1. వేయి తలలవాడు పురుషుండు దాను
వేయి కన్నులవాడు వేయి పాదములవాడు
దాను భూమిని అన్ని వైపుల ఆవరించినాడు
ఆపైన పదివేళ్ళయంత మించి యుండినాడు.

2. పురుష ఏవేదగ్ం సర్వమ్ యద్భూతం యచ్చ భవ్యమ్।
ఉతామృతత్వస్యేశానః। యదన్నేనాతిరోహతి॥

2. పురుషుడే ఇది అంతయును చూడ
జరిగినది జరుగబోవునది గూడ
మరి అమృతత్వమునకు ఈశానుండు యతడు
ప్రాణుల అన్నము కొరకు లేచి యుండువాడు.

3. ఏతావానస్య మహిమా।  అతో జ్యాయాగ్శ్చ పూరుషః।
పాదోఽస్య విశ్వా భూతాని। త్రిపాదస్యామృతం దివి॥

3. ఇట్టి మహిమ అతనిది తరచిచూడ
దీనికన్న మించినవాడు పురుషుండుదాను
అతని ఒక పాదమ్ము ఈ విశ్వమంతయును
అతని మూడు పాదములు అమృతత్వమ్ము దివిన.

4. త్రిపాదూర్ధ్వ ఉదైత్పురుషః। పాదోఽ స్యేహాఽఽ భవాత్పునః।
తతో విష్వఙ్వ్యక్రామత్। సాశనానశనే అభి॥

4. పురుషుని మూడు పాదములు పైన యుండు
నాలుగవ పాదము ఇహమున తిరిగి పుట్టుచుండు
మరియు వివిధ రూపములనందుచుండు
సమస్త చరాచరముల సృష్టి జరుపుచుండు.

5. తస్మాద్విరాడజాయత। విరాజో అధి పూరుషః॥
స జాతో అత్యరిచ్యత। పశ్చాద్భూమిమథో పురః॥

5. అతని నుండి విరాటుడుద్భవిల్లె
విరాటుని నుండి జీవపురుషుడుద్భవిల్లె
పుట్టినంతనె అతడు రూపమంది విస్తరిల్లె
అంత భూమిని పురమును సృష్టి చేసె.

6. యత్పురుషేణ హవిషా। దేవా యజ్ఞమతన్వత।
వసంతో అస్యాసీదాజ్యమ్। గ్రీష్మ ఇధ్మశ్శరద్ధవిః॥

6. ఆ పురుషుని హవిస్సుగ చేసియుంచి
దేవతలు యజ్ఞమునాచరించినారు
వసంతము దానికి ఆజ్యమాయె
గ్రీష్మము కట్టెలు శరత్తు హవియునయ్యె.

7. సప్తాస్యాసన్పరిధయః। త్రిః సప్త సమిధః కృతాః।
దేవాయద్యజ్ఞం తన్వానాః। అబధ్నన్పురుషం పశుమ్॥

7. ఆ యజ్ఞమునకు సప్త పరిధులుండె
ఇరువదియొకటి సమిధలు గూడ యుండె
ఆ యజ్ఞమును దేవతలు జరిపించినారు
బంధించి వేసి పురుషుని పశువుగను చేసి.

8. తం యజ్ఞం బర్హిషి ప్రౌక్షన్। పురుషం జాతమగ్రతః।
తేన దేవా అయజంత। సాధ్యా ఋషయశ్చ యే॥

8. విరాట్పురుషుని మొదలు పుట్టినట్టివాని
ఆ యజ్ఞమున ప్రోక్షణమ్ముగను చేసి
దేవతలు ఋషులు సాధ్యులును గూడ
ఆ యజ్ఞమును నడిపించి యుండ్రి.

9. తస్మాద్యజ్ఞాత్సర్వహుతః। సంభృతం పృషదాజ్యమ్।
పశూగ్‌స్తాగ్‌శ్చక్రే వాయవ్యాన్। ఆరణ్యాన్గ్రామ్యాశ్చ యే॥

9. అపుడాసర్వహుత యజ్ఞమ్మునందు
పెరుగుతో కూడి నేయి సంభూతమయ్యె
వాయువున యెగురు పక్షులును కల్గె
అరణ్య గ్రామ్య పశువులును కల్గించబడెను.

10. తస్మాద్యజ్ఞాత్సర్వహుతః। ఋచః సామాని జజ్ఞిరే।
ఛందాగ్ంసి జజ్ఞిరే తస్మాత్ యజుస్తస్మాదజాయత॥

10. ఆ సర్వహుతయజ్ఞమ్మునందు
ఋక్కులు సామగానములుద్భవిల్లె
అథర్వఛందములు కూడ వచ్చె
యజుష్మంత్రములు కూడ కల్గె.

11. తస్మాదశ్వా అజాయంత। యే కే చోభయాదతః।
గావో హ జజ్ఞిరే తస్మాత్। తస్మాజ్జాతా అజావయః॥

11. అంత అశ్వములు జనియించెనపుడు
అవి రెండు వైపుల పన్నులు కలిగియుండె
అంత గోవులు కూడ ఉద్భవిల్లెనపుడు
అపుడు మేకలు గొర్రెలు కూడ కల్గించబడెను.

12. యత్పురుషం వ్యదధుః। కతిధా వ్యకల్పయన్।
ముఖం కిమస్య కౌ బాహూ। కావూరూ పాదావుచ్యేతే॥

12. అట్లు వర్ణించబడిన పురుషునికినంత
ఎన్ని విధముల కల్పన చేయబడెను?
అతని ముఖము యెవరు బాహువులు యెవరు?
అతని ఊరువులు యెవరు పాదములు యెవరు?

13. బ్రాహ్మణో౽స్య ముఖమాసీత్। బాహూ రాజన్యః కృతః।
ఊరూ తదస్య యద్వైశ్యః। పద్భ్యాగ్ం శూద్రో అజాయత॥

13. జ్ఞానము అతని ముఖము చూడ
శౌర్యము అతని బాహువులు చూడ
వాణిజ్యమతని ఊరువులు చూడ
కర్మ సేవయే అతని పాదములు గూడ.

14. చంద్రమా మానసో జాతః। చక్షోః సూర్యో అజాయత।
ముఖాదింద్రశ్చాగ్నిశ్చ। ప్రాణాద్వాయురజాయత।

14. అతని మనసు నుండి చంద్రుడుద్భవిల్లె చూడ
అతని కన్నుల నుండి సూర్యుడుదయించె గూడ
అతని ముఖము నుండి ఇంద్రాగ్నులు కలిగినారు
అతని ప్రాణముల నుండి వాయువు కల్గెగూడ.

15. నాభ్యా ఆసీదంతరిక్షమ్। శీర్ష్ణో ద్యౌః సమవర్తత।
పద్భ్యాం భూమిర్దిశః శ్రోత్రాత్। తథా లోకాగ్ం అకల్పయన్॥

15. అతని నాభి నుండి అంతరిక్షమ్ము వచ్చె
అతని శీర్షము నుండి వెలుగు మెరుపు వచ్చె
పాదముల నుండి భూమి చెవుల నుండి దిశలు
ఆ విధముల లోకములు కల్పించబడెను.

16. వేదాహమేతం పురుషం మహాంతమ్। ఆదిత్యవర్ణం తమసస్తు పారే।
సర్వాణి రూపాణి విచిత్య ధీరః। నామాని కృత్వాఽభివదన్ యదాస్తే॥

16. తెలియుదును నేను మహాంతుడైన ఆ పురుషుని గూర్చి చూడ
ఆదిత్య వర్ణమున తమసమున కావలయున్న వాని
సర్వ రూపములను కల్పించు ధీరుడైన వాని
నామములను కూడ కల్పించు క్రియాశీలియైనవాని.

17. ధాతా పురస్తాద్యముదాజహార। శక్రః ప్రవిద్వాన్ప్రదిశశ్చతస్రః।
తమేవం విద్వానమృత ఇహ భవతి। నాన్యః పంథా అయనాయ విద్యతే॥

17. విధాత పూర్వము మొదలు ఎవరిని దర్శించి తెలిసియుండె
శక్రుడు నాలుగు దిక్కుల ఎవరిని చక్కగ చూసియుండె
అతనిని తెలిసిన విద్వాంసుడు ఇహమునందె అమృతత్త్వమ్ము నందు
అట్టి ముక్తినందుటకు మరి వేరు మార్గమ్ము లేదు.

18. యజ్ఞేన యజ్ఞమయజంత దేవాః। తాని ధర్మాణి ప్రథమాన్యాసన్।
తే హ నాకం మహిమానః సచంతే। యత్ర పూర్వే సాధ్యాః సంతి దేవాః॥

18. యజ్ఞము వలన యజ్ఞమును దేవతలు యజించిచేయ
అదియె ప్రథమ శ్రేష్ఠ ధర్మమ్ము నాయె
ఆ విధముగ మహిమానులు నాకమందు చుంద్రు
ఎచట పూర్వమున సాధ్యులు దేవతలు యుండినారు.

19. అద్భ్యః సంభూతః పృథివ్యై రసాచ్చ। విశ్వకర్మణః సమవర్తతాధి।
తస్య త్వష్టా విదధద్రూపమేతి। తత్పురుషస్య విశ్వమాజానమగ్రే॥

19. జలము నుండి పృథివి యొక్క రసము నుండి విశ్వముద్భవిల్లె
విశ్వకర్మ నుండి అధిబ్రహ్మ జనియించి యుండె
త్వష్ట భగవంతుడు బ్రహ్మను రూపొందించి అందున వ్యాపించి యుండె
ఆ పురుషుని విశ్వరూపము మొట్టమొదలు ఉద్భవించె.

20. వేదాహమేతం పురుషం మహాంతమ్। ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్।
తమేవం విద్వానమృత ఇహ భవతి। నాన్యః పంథా విద్యతేఽయనాయ॥

20. తెలియుదును నేను మహంతుడైన ఆ పురుషుని గూర్చి చూడ
ఆదిత్య వర్ణమున తమసమున కావలయున్న వాని
అతనిని తెలిసిన విద్వానుడు ఇహ నందె అమృతత్త్వమ్ము నందు
అట్టి ముక్తినందుటకు మరి వేరు మార్గమ్ము లేదు.

21. ప్రజాపతిశ్చరతి గర్భే అంతః। అజాయమానో బహుధా విజాయతే।
తస్య ధీరాః పరిజానంతి యోనిమ్। మరీచీనాం పదమిచ్ఛంతి వేదసః॥

21. ప్రజాపతి ఈ జగము లోపల చరించుచున్నాడు చూడ
జనించకుండనె బహు విధముల ఉద్భవించుచుండు
ఆ ప్రజాపతిని ధీరులు బాగుగ తెలియుచుంద్రు
బ్రహ్మవంటి వారును మరీచి పదముల కోరుచుంద్రు.

22. యో దేవేభ్య ఆతపతి। యో దేవానాం పురోహితః।
పూర్వో యో దేవేభ్యో జాతః। నమో రుచాయ బ్రాహ్మయే॥

22. దేవతలకు తేజరూపమైన యతడు
దేవతలకు పురోహితుడైన యతడు
దేవతల కంటె పూర్వము జనియించినతడు
అట్టి వెలుగు రూపముయైన బ్రహ్మకు నతుల నిడుదు.

23. రుచం బ్రాహ్మం జనయంతః। దేవా అగ్రే తదబ్రువన్।
యస్త్వైవం బ్రాహ్మణో విద్యాత్। తస్య దేవా అసన్ వశే॥

23. బ్రహ్మ సత్యమును గూర్చి చెప్పినపుడు
దేవతలు ఆదిలో ఇట్లు తెలిపినారు
బ్రహ్మను ఇట్లు తెలిసినవారెవరైనా గూడ
వారికి దేవతలు వశమగుచునుంద్రు.

24. హ్రీశ్చ తే లక్ష్మీశ్చ పత్న్యౌ। అహోరాత్రే పార్శ్వే।
నక్షత్రాణి రూపమ్। అశ్వినౌ వ్యాత్తమ్॥

24. హ్రీదేవి మరియు లక్ష్మీదేవి నీకు పత్నులైనవారు
అహోరాత్రములు నీరెండు పార్శ్వములు చూడ
నక్షత్రములన్ని నీ రూపమ్ము చూడ
అశ్వినీ దేవతలు నీ ముఖము చూడ.

25. ఇష్టం మనిషాణ। అముం మనిషాణ।
సర్వం మనిషాణ॥

25. మేము కోరినది ప్రసాదించు మాకు
జ్ఞానమును కూడ ప్రసాదించు మాకు
సర్వమును ప్రసాదించు మాకు.

ఓం తచ్చం యోరావృణీమహే।
గాతుం యజ్ఞాయ।
గాతుం యజ్ఞపతయే।
దైవీ స్వస్తిరస్తు నః।
స్వస్తిర్మానుషేభ్యః।
ఊర్ధ్వం జిగాతు భేషజమ్।
శం నో అస్తు ద్విపదే।
శం చతుష్పదే।
ఓం శాంతిః శాంతిః శాంతిః॥

ఓం మాయజ్ఞమనుకూలమగుటకు ప్రార్థింతుమిపుడు
యజ్ఞము కొరకు గానము చేసెదముగాక
యజ్ఞపతి కొరకు గానము చేసెదముగాక
దైవము మాకు స్వస్తి కల్గించుగాక
మనుష్యులకు స్వస్తి కలుగుగాక
మేమిక ముందు ఆరోగ్యముగ ఉండెదముగాక
ద్విపదులు సుఖముండెదరుగాక
చతుష్పదములు సుఖముండుగాక
ఓం శాంతిః శాంతిః శాంతిః